RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 3 | శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## టెహ్రాన్ రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ క్షిపణులను ప్రదర్శించిన ఇరాన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ తన సైనిక బలాన్ని చాటుతూ టెహ్రాన్‌లోని రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ప్రదర్శనలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి కలిగిన లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను ప్రదర్శించారు.ప్రదర్శనలో ప్రధానంగా 'ఖదర్' అనే అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణిని భారీ జనసమూహం మధ్య రోడ్డుపై ర్యాలీగా తీసుకెళ్లారు.

2



## నెతన్యాహు ప్లాన్‌ను వాళ్లు తిరస్కరించారు.. ట్రంప్ అంగీకరించారు: విదేశాంగ మాజీ కార్యదర్శి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం దశాబ్దాలుగా ఉంది. అమెరికా సహాయంతో ఇరాన్‌పై దాడి చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎప్పట్నుంచో ప్లాన్ చేస్తున్నారని అగ్రరాజ్య విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి జాన్ కెర్రీ వెల్లడించారు.

2





2 లో..

## శాంతి చర్చల విషయంలో ఒత్తిడి లేదు..

### మా దృష్టి దాని పైనే: డొనాల్డ్ ట్రంప్

ఇరాన్‌తో శాంతి చర్చల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలను త్వరగా పున:ప్రారంభిం చాలనే ఒత్తిడి తనపై లేదన్నారు. ఇరాన్‌తో కచ్చితంగా, త్వరగా ఒప్పం దం చేసుకోవాలనే ఒత్తిడి తనపై లేదని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వెల్లడిం చారు. ఇరాన్‌తో శాంతి చర్చల విషయంలో త్వరపడటం కంటే సరైన ఒప్పందం కుదుర్చుకోవడం ముఖ్యమని ట్రంప్ స్పష్టం చేశారు. 'మేము తీసుకునే నిర్ణయం గత ఒప్పందాల కంటే మెరుగ్గా ఉండాలి' అని పేర్కొన్నారు. మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఈ ఘర్షణలను తాను త్వరగా ముగించాలనుకుంటున్నానని వస్తున్న వార్తలు నిజం కాదన్నారు.

## మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న

# టీఎంసీకి శిక్ష విధించాలి

- ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఈసీకి అభినందనలు
- బెంగాల్‌లో టీఎంసీ జంగిల్ రాజ్ ముగిస్తున్నాం
- మమత పాలనలో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి
- మమత చేసిన దుర్మార్గాలపై విచారణ చేస్తాం
- టిఎంసి అవినీతిని కక్కిస్తాం
- ప్రధాని నరేంద్ర మోదీ



ఇవాళ(గురువారం) ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఎన్నికల ప్రచార సభకు బెంగాల్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీఎంసీ, కాంగ్రెస్ కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నారని ప్రధాని మోదీ అన్నారు.'మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీకి శిక్ష విధించాలి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఈసీకి అభినందనలు. బెంగాల్‌లో టీఎంసీ జంగిల్ రాజ్ ముగిస్తున్నాం. మమత పాలనలో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. మమత చేసిన దుర్మార్గాలపై విచారణ చేస్తాం. బెంగాల్‌లోకి చొరబాటు దారులను టీఎంసీ ప్రోత్సహిస్తుంది.

వార్త 2లో



## కేసీఆర్‌పై చర్యలు తీసుకునే దమ్ములేకే మాపై విమర్శలు: కిషన్ రెడ్డి

2

## రెండో రోజూ కొనసాగుతున్న

# ఆర్టీసీ కార్మికుల సమ్మె.. ప్రయాణికుల అవస్థలు..



2

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో నేటి నుంచి మహా ధర్నాకు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని తేల్చి చెప్పింది. సకల జనుల సమ్మె తరహాలో నేటి నుంచి పోరుబాట పట్టాలని కార్మికులకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాపుల్లో ఆందోళనలకు పిలుపునిచ్చింది.ఆర్టీసీ జేఏసీ పిలుపుతో ఈ రోజు కూడా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. డిపోల వద్ద కార్మికులు తమ నిరసనలు తెలుపుతున్నారు.



2 లో..

## హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలే : ఎంపీ చామల కిరణ్

## ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది: తలసాని శ్రీనివాస్

ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్( ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు.



2



2

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాంచందర్ రావు

# మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీకి శిక్ష విధించాలి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఈసీకి అభినందనలు

బెంగాల్‌లో టీఎంసీ జంగిల్ రాజ్ ముగిస్తున్నాం

మమత పాలనలో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి

మమత చేసిన దుర్మార్గాలపై విచారణ చేస్తాం

టిఎంసి అవినీతిని కక్కిస్తాం

ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇవాళ(గురువారం) ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఎన్నికల



ప్రచార సభకు బెంగాల్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీఎంసీ, కాంగ్రెస్ కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నారని ప్రధాని మోదీ అన్నారు.'మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీకి శిక్ష విధించాలి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఈసీకి అభినందనలు. బెంగాల్‌లో టీఎంసీ జంగిల్ రాజ్ ముగిస్తున్నాం. మమత పాలనలో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. మమత చేసిన దుర్మార్గాలపై విచారణ చేస్తాం. బెంగాల్‌లోకి చొరబాటు దారులను టీఎంసీ ప్రోత్సహిస్తుంది. సరిహద్దు భద్రతను, ప్రమాదంలో పడేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిఎంసి అవినీతిని కక్కిస్తాం' అని మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ ఓటింగ్ ఇవాళ(ఏప్రిల్ 23) జరుగుతోంది. తొలి దశలో 152 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తోన్నారు . మిగిలిన ప్రాంతాలలో ఏప్రిల్ 29న ఓటింగ్ జరగనుంది. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ బెంగాల్లో పర్యటించారు. ఈ ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

## శాంతి చర్చల విషయంలో ఒత్తిడి లేదు..

### మా దృష్టి దాని పైనే: డొనాల్డ్ ట్రంప్

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్‌తో శాంతి చర్చల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలను త్వరగా పునఃప్రారంభించాలనే ఒత్తిడి తనపై లేదన్నారు. ఇరాన్‌తో కచ్చితంగా, త్వరగా ఒప్పందం చేసుకోవాలనే ఒత్తిడి తనపై లేదని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో శాంతి చర్చల విషయంలో త్వరపడటం కంటే సరైన ఒప్పందం కుదుర్చుకోవడం ముఖ్యమని ట్రంప్ స్పష్టం చేశారు. 'మేము తీసుకునే నిర్ణయం గత ఒప్పందాల కంటే మెరుగ్గా ఉండాలి' అని పేర్కొన్నారు. మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఈ ఘర్షణలను తాను త్వరగా ముగించాలనుకుంటున్నానని వస్తున్న వార్తలు నిజం కాదన్నారు. అమెరికా ప్రజల భవిష్యత్తు కోసం ఓ మంచి ఒప్పందం కుదుర్చుకోవడం పైనే తమ ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. హోర్ముజ్ జలసంధిలో బుధవారం జరిగిన కాల్పుల ఘటన గురించి కూడా ట్రంప్ మాట్లాడారు. బుధవారం ఇరాన్ స్వాధీనం చేసుకున్న నౌకలు అమెరికావి కావన్నారు. హోర్ముజ్ జలసంధిలో పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తు న్నట్టు తెలిపారు. అమెరికా అమలు చేస్తున్న నౌకా దిగ్బంధనం వల్ల ఇరాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, బాంబుల దాడి కంటే దీని గురించే ఆ దేశ నాయకులు ఎక్కువ ఆందోళన చెందుతున్నారని ట్రంప్ పేర్కొన్నారు. నౌకా దిగ్బంధనం వల్ల ఇరాన్ చమురు బావులు శాశ్వతంగా మూత పడాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు.

## టెహ్రాన్ రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ క్షిపణులను ప్రదర్శించిన ఇరాన్

ఇంటర్నెట్ డెస్క్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ తన సైనిక బలాన్ని చాటుతూ టెహ్రాన్‌లోని రెవల్యూషన్ స్క్వేర్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ప్రదర్శనలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి కలిగిన లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను ప్రదర్శించారు.ప్రదర్శనలో ప్రధానంగా 'ఖదర్' అనే అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణిని భారీ జనసమూహం మధ్య రోడ్డుపై ర్యాలీగా తీసుకెళ్లారు. ఇది పాత 'షహాబ్–3' క్షిపణికి లేటెస్ట్ వెర్షన్. ఈ భారీ క్షిపణి ద్రవ, ఘన ఇంధన చోదక వ్యవస్థలను కలిగి, క్లస్టర్ బాంబులను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. ఈ సందర్భంగా పెద్దఎత్తున ఇరానియన్లు దేశ జాతీయ పతాకాలు చేతబట్టి రోడ్ల మీద హర్షధ్వానాలు చేశారు.ఇదిలాఉండగా, ఇరాన్ వైమానిక దళం, నౌకాదళం పూర్తిగా నిర్వీర్యమయ్యాయని అమెరికా గతంలో పేర్కొన్నప్పటికీ, తాజా నివేదికలు భిన్నంగా ఉన్నాయి. ఇరాన్ వద్ద ఇంకా వేల సంఖ్యలో క్షిపణులు, 'కామికాజ్' డ్రోన్లు క్షేమంగా ఉన్నాయని అమెరికా నిఘా సంస్థ అంచనా వేసింది.అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఐదు వారాలకు పైగా దాడులు జరిపినప్పటికీ, ఇరాన్ తన క్షిపణి లాంచర్లలో సగానికి పైగా సురక్షితంగా ఉంచుకోగలిగిందని సీఎన్ఎన్ పరిశోధనలో తేలింది. క్లుప్తంగా చెప్పాలంటే, కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, తన ఆయుధ సంపత్తి ఏమాత్రం తగ్గలేదని ఇరాన్ ఈ ర్యాలీ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పింది.

## నెతన్యాహు ప్లాన్‌ను వాళ్లు తిరస్కరించారు.. ట్రంప్ అంగీకరించారు: విదేశాంగ మాజీ కార్యదర్శి

ఇంటర్నెట్ డెస్క్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం దశాబ్దాలుగా ఉంది. అమెరికా సహాయంతో ఇరాన్‌పై దాడి చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎప్పట్నుంచో ప్లాన్ చేస్తున్నారని అగ్రరాజ్య విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి జాన్ కెర్రీ వెల్లడించారు. ఇరాన్‌పై యుద్ధం చేయాలనే ప్రతిపాదనను నెతన్యాహు ఇంతకు ముందు కూడా అమెరికా అధ్యక్షుల ముందు పలుసార్లు పెట్టారని జాన్ కెర్రీ వెల్లడించారు. అయితే ఈ ప్రతిపాదనను అమెరికా మాజీ అధ్యక్షులు ఒబామా, బుష్, బైడెన్ తిరస్కరించారని తెలిపారు జాన్ కెర్రీ ఒక టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'ఒబామా వద్దన్నారు. బుష్ వద్దన్నారు. అధ్యక్షుడు బైడెన్ వద్దన్నారు. నేను కూడా ఆ సంభాషణలలో భాగమయ్యాను' అని చెప్పారు. నెతన్యాహు చాలా కాలంగా ఇరాన్‌పై దాడి చేయాలని అమెరికాను ఒత్తిడి చేస్తున్నారని కెర్రీ చెప్పారు. కానీ గత అధ్యక్షులు దౌత్యపరమైన పరిష్కారాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారని తెలిపారు. ట్రంప్ మాత్రం నెతన్యాహు మాటలు విని యుద్ధానికి దిగారని అన్నారు.వియత్నాం, ఇరాక్ యుద్ధాలు రెండూ ఒకే పాఠాన్ని నేర్పుతున్నాయని, వియత్నాం యుద్ధ వీరుడిగా తనకు ఆ పాఠం తెలుసని కెర్రీ పేర్కొన్నారు. 'వియత్నాం యుద్ధంలో పాల్గొన్న ఒక అనుభవజ్ఞుడిగా చెబుతున్నాను. దేని గురించి ఆ యుద్ధం చేయాలో మాకు చెప్పలేదు. పూర్తిగా అబద్ధాలు చెప్పారు. ముందు అమెరికా ప్రజలకు అబద్ధాలు చెప్పి.. ఆ తర్వాత వారి కొడుకులను, కూతుళ్లను యుద్ధానికి పంపమని అడగవద్దు' అని కెర్రీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నెతన్యాహు ఎలా ఒప్పించారో న్యూయార్క్ టైమ్స్ వివరించింది. 'ఫిబ్రవరి 11న సిట్యుయేషన్ రూమ్‌లో, నెతన్యాహు మాట్లాడుతూ.. ఇరాన్‌లో పాలన మార్పునకు సమయం ఆసన్నమైందని అన్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌కు అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త మిషన్ ముగింపు పలకగలదని నెతన్యాహు గట్టిగా వాదించారు' అని ఆ నివేదిక పేర్కొంది. 'ఇది మంచి ఆలోచనగానే అనిపిస్తోంది' అంటూ అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌కు ట్రంప్ పచ్చజెండా ఊపారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

## కేసీఆర్‌పై చర్యలు తీసుకునే దమ్ములేకే మాపై విమర్శలు: కిషన్ రెడ్డి

హైదరాబాద్,

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి( స్పందించారు. గురువారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.రెండేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలే: ఎంపీ చామల కిరణ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించారు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్ధాలు, పిట్ట కథలు చెప్పారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయింది? సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోంది? బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండి' అని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానిం చారు. కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ గుండెకాయ అన్నారని.. మేడిగడ్డ కుంగిపోయాక కాళేశ్వరం కూలిపోయినట్టే కదా అని ఎంపీ అడిగారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే ప్రమాదమని ఎన్‌డీఎస్ఏ చెప్పిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. నాణ్యత పాటించకుండా ప్రాజెక్ట్ కట్టి.. కూలిపోగానే కాంగ్రెస్‌పై కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పు పట్టలేదని తెలిపారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విచారణకు రమ్మన్న అంశంపై మాత్రమే కోర్టు అభ్యంతరం తెలిపిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అప్పు పుట్టకపోతే కార్పొరేషన్ ఏర్పాటు చేసి అప్పు తెచ్చారని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది: తలసాని శ్రీనివాస్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్( ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి మర్చిపోలేనిదని.. ఆ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని ఆనాడు కేసీఆర్ కేబినెట్ నిర్ణయం తీసుకుందని.. కానీ ప్రభుత్వం మారిందని తెలిపారు. ఆర్టీసీకి ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని చెప్పుకొచ్చారు. రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు వెనకుండి సమ్మె చేయిస్తున్నారని ఓ మంత్రి అంటున్నారని.. అసలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీరిస్తే సమ్మె ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. సమ్మె చేసే ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందరం కలిసి సెక్రటేరియట్ ముట్టడికి వెళ్దామని.. ప్రభుత్వం మెడలు వంచి హామీలను సాధిద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నారని.. ఆర్టీసీ బస్సు నడిపిన డ్రైవర్లకు ఎలక్ట్రికల్ బస్సు నడపడం రాదా అని నిలదీశారు. 'మీరు ధైర్యంగా పోరాటం చేయండి. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. మీ వెనుక మా పార్టీ మొత్తం ఉంది' అంటూ ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సమావేశం అయిన వెంటనే



ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. హామీల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలన్నారు. తూతూ మంత్రంగా ఒప్పుకోవద్దని జేఏసీ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. 29 డిమాండ్లు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారని.. మరి ఆ 29 డిమాండ్లు ఏంటో మీడియా సాక్షిగా విడుదల చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

## రెండో రోజూ కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె.. ప్రయాణికుల అవస్థలు..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండో రోజూ కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో నేటి నుంచి మహా ధర్నాకు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని తేల్చి చెప్పింది. సకల జనుల సమ్మె తరహాలో నేటి నుంచి పోరుబాట పట్టాలని కార్మికులకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాపుల్లో ఆందోళనలకు పిలుపునిచ్చింది.ఆర్టీసీ జేఏసీ పిలుపుతో ఈ రోజు కూడా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. డిపోల వద్ద కార్మికులు తమ నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం చర్చల పేరుతో తమను తప్పుదారి పట్టిస్తోందని కార్మికులు మండిపడుతున్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 30 శాతం తగ్గకుండా 2021 వేతన సవరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేయాలని కోరుతున్నారు. సమస్యలు తీరే వరకు వెనకడుగు వేయబోమని తేల్చి చెబుతున్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్ తమకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని టీజీఎస్ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక నానావస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాలంటే అధిక ఛార్జీలతో దోపిడీ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాంచందర్ రావు

హైదరాబాద్,

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు.ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరఫున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ:

ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణ చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ కోర్టు విచారణ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంపై హైకోర్టు సీరియస్ అయింది. కేజ్రీవాల్ వాదనలకు సంబంధించిన వీడియోలను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి తక్షణమే తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది.కోర్టు నిబంధనలను ఉల్లంఘించి వీడియోలు రికార్డ్ చేశారని, దీనిపై విచారణ జరపాలని న్యాయవాది వైభవ్ సింగ్ పిటిషన్ దాఖలు చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు వ్యవహరించారని పిటిషనర్ వాదించారు. దీనిపై విచారణ జరపాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్ర వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌తో పాటు సంబంధిత సోషల్ మీడియా సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.




తిరుపతి:-



తిరుమల శ్రీవారి సన్నిధిలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు కుటుంబ సభ్యులు.. ఈరోజు ఉదయం తెల్లవారుజామున కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తన మనుమరాలు పుట్టు వెంట్రుకలు(తల నీలాలు) తీయించి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారు..




# అక్రెడిటేషన్ కమిటీని మార్చకపోతే ఆందోళన తప్పదు

## అక్రెడిటేషన్ కమిటీ అనేది జర్నలిస్టుల హక్కు ఐ అండ్ పీఆర్ కమిషనర్ ను కలిసిన జర్నలిస్ట్ సంఘాల నేతలు

హైదరాబాద్:ఏప్రిల్23

సమాచార-ప్రజాసంబంధాల శాఖ కార్యాలయంలో ఐ ఆండ్‌పీఆర్ కమిషనర్ సీఎహెచ్.ప్రియాంకను టీయుడబ్ల్యూజె అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ నేతృత్వంలో కలిసి అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటులో జరిగిన అక్రమాలను జర్నలిస్టు సంఘాల నేతలు గురువారం వివరించారు. హైదరాబాద్ జిల్లా యంత్రాంగం నిబంధనలను తుంగలో తొక్కి సీనియారిటీని విస్మరించి ఏకపక్షంగా ప్రకటించిన హైదరాబాద్ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీని తక్షణమే రద్దు చేసి పునర్వ్యవస్థీకరించకుంటే ఆందోళన తప్పదని పలు జర్నలిస్టు యూనియన్లు హెచ్చరించాయి. గురువారం ప్రజాసంబంధాల





శాఖ కార్యాలయంలో ఐ ఆండ్ పీఆర్ కమిషనర్ సీఎహెచ్.ప్రియాంకను కలిసి హైదరాబాద్ అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటులో జరిగిన అక్రమాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా , సీనియర్ జర్నలిస్టులను టక్కన పెట్టి కేవలం తమ అనుకూలంగా ఉండే జర్నలిస్టులకు స్థానం కల్పించి కమిటీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఏళ్ల తరబడి వృత్తిలో కొనసాగుతున్న ప్రధాన పత్రికల సీనియర్ జర్నలిస్టులను విస్మరించారని పేర్కొన్నారు. అడ్వరైజ్‌మెంట్ విభాగాలకు చెందిన వారికి కూడా కమిటీలో ప్రాధాన్యత కల్పించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్ధం కావడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఫోటో, వీడియో, ఉర్దూ, ఎలక్ట్రానిక్, చిన్న పత్రికల యూనియన్లు ప్రతిపాదించిన అర్హులైన పేర్లను బుట్టదాఖలు చేయడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిటీ ఎంపిక ప్రక్రియలో కనీస పారదర్శకత లేకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. అధికారుల తీరు వల్ల సీనియర్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని, నిరంకుశంగా, కక్ష పూరితంగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు. మీడియా అక్రెడిటేషన్ కమిటీ అనేది జర్నలిస్టుల హక్కులకు సంబంధించినది, దానిని కొందరి ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అర్హులైన సీనియర్లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని, తక్షణమే కమిటీని ప్రక్షాళన చేసి అన్ని విభాగాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టులందరినీ ఏకం చేసి ఐఅండ్‌పీఆర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అల్టిమేటం జారీ చేశారు. కమిషనర్‌ను కలిసిన ప్రతినిధుల బృందంలోటియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ. మాజీద్,హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు శిగ శంకర్, స్మాల్ అండ్ మీడియం అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీగౌస్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జనార్ధన్ రెడ్డి సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మెను విరమించాలని రాష్ట్ర మంత్రిమండలి విజ్ఞప్తి

ఆర్టీసీ కార్మికులు సమ్మెను విరమించాలని రాష్ట్ర మంత్రిమండలి విజ్ఞప్తి చేసింది. చర్చల ద్వారా కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేసింది. చర్చలకు రావాలని కార్మిక సంఘాలను ఆహ్వానించింది. కార్మిక సంఘాల ప్రతినిధులతో రేపు (శుక్రవారం) చర్చలు జరపాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి నేతృత్వంలోని మంత్రుల బృందానికి చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సుదీర్ఘంగా చర్చించింది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని సమావేశంలో ముఖ్యమంత్రి గారు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు విషయాన్ని మంత్రివర్గ సమావేశం చర్చించింది. జ్యుడీషియల్ కమిషన్ నియామకాన్ని హైకోర్టు తప్పుబట్టలేదని, పైగా కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమని, రాజ్యాంగబద్ధమని కూడా అభిప్రాయపడిందని సమావేశంలో అడ్వకేట్ జనరల్ తీర్పు వివరాలను వెల్లడించారు. ఆ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని దీనిపై న్యాయనిపుణులతో చర్చించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించి బెనిఫిట్స్ అందించే అంశంపై మంత్రివర్గ సమావేశం చర్చించింది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ. 6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 8 వేల కోట్లు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి అవసరమైన నిధులను సర్దుబాటు చేయాలని నిర్ణయించారు. ఆర్థిక వనరుల సమీకరణలో భాగంగా ప్రజాప్రతినిధుల జీతాల్లో 50 శాతం తగ్గించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సర్దుబాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్న ప్రతిపాదనపై మంత్రులంతా ఉదారంగా ముందుకొచ్చి తమ ఆమోదం తెలియజేశారు. అలాగే, రిసోర్స్ మొబిలైజేషన్ కోసం నియమించిన సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలను పిలిచి చర్చలు జరపాలని, ఆర్థిక వనరుల సమీకరణతో పాటు వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియాన్ని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. స్టేడియంకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న 76 ఎకరాల్లో 64 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో 21 రకాల క్రీడలకు సంబంధించిన సౌకర్యాలను కల్పించాలని నిర్ణయించారు. మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. అలాగే, మంచిర్యాల జిల్లా హాజీపూర్ రెవెన్యూ పరిధిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ అక్వా పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు. ఈ వివరాలను మంత్రులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, శ్రీ వాకిటి శ్రీహరి గారు పత్రికా సమావేశంలో వెల్లడించారు. అంతకుముందు మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దామోదర రాజనర్సింహ గారు, కోమటిరెడ్డి











వెంకట్ రెడ్డి గారు విడిగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని, కార్మికుల డిమాండ్లపై చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ సమయంలో కార్మికులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, అనాలోచిత చర్యలకు పాల్పడి తమ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని కోరారు. క్షణికావేశంలో ఆత్మబలిదానాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పూర్తిగా సానుకూల దృక్పథంతో ఉందని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పిపిపి మెడికల్ కాలేజీలు - ప్రమాదకర విధానం



రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వైద్య రంగంలో ప్రమాదకర ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) విధానానికి తెర లేపింది. గత వైసిపి ప్రభుత్వంలో మంజూరయిన 10 ప్రభుత్వ వైద్య కళాశాలలు వీటికి అనుబంధంగా ఏర్పడే ఆసుపత్రులను ప్రవేట్ సంస్థల ఆధీనంలోకి తీసుకురావాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పిస్తూ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టబోతున్నది. వైసిపి ప్రభుత్వ కాలంలో మంజూరైన 17 వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పిపిపి పద్ధతిలో రూ.8548 కోట్ల నిధులు ఆమోదించగా కేవలం నాలుగేళ్లలో రూ.2225 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి ఐదు కళాశాలలనే అరకొరగా పూర్తి చేసిందని చంద్రబాబు ప్రభుత్వం విమర్శిస్తున్నది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని వైద్య రంగంలో అమలుకు పూనుకుందని చెబుతూనే ఈ విధానం ఎంతో గొప్పదని, ప్రజలకు చాలా మేలు కలుగుతుందని ప్రచారం చేస్తున్నది. పైపెచ్చు పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు, ఆసుపత్రులు అన్నీ ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంటాయని, కావాలనే ప్రతిపక్ష పార్టీలు బురద జల్లుతున్నాయని ప్రజలను నమ్మించటానికి ప్రయత్నం చేస్తున్నది. పిపిపి విధానాన్ని రాష్ట్రంలో ప్రజలు, అన్ని పక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. నిరసనలు, ఆందోళనలు సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల్సింది పోయి చాలా దౌర్జన్య పూరితంగా వ్యవహరిస్తున్నది. దేశంలో జాతీయ రహదారులన్నీ పిపిపి పద్ధతిలో ఉన్నాయని, అవి ప్రైవేటు వారి చేతుల్లోకి వెళ్ళలేదు కదా అని ముఖ్యమంత్రి ఏకంగా అడ్డగోలు వాదనలు చేస్తున్నారు. మొత్తం 10 వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టటానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు ప్రారంభించింది. ఒక్కో మెడికల్ కాలేజీలో 150 ఎంబిబిఎస్, 24 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల ప్రాతిపదికన, 625 పడకల సామర్థ్యంగల ఆసుపత్రి నిర్మాణంతో మొదటి దశగా మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ఇవ్వటానికి ప్రైవేటు సంస్థలను ఆహ్వానిస్తూ టెండర్ల ప్రకటన కూడా ప్రభుత్వం విడుదల చేసింది. పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం వైద్య కళాశాలలకు రెండో దశలో టెండర్లను పిలవడానికి ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. టెండర్లలో పేర్కొన్న ఒప్పంద పత్రాన్ని పరిశీలిస్తే పిపిపి విధానం ఎంత ప్రమాదకరమో, ప్రజావనరులను ఈ ప్రభుత్వం తమకు కావలసిన వారికి ఎలా ధారాదత్తం చేస్తున్నదో అర్థమౌతుంది. ఒప్పంద పత్రంలో ప్రతిపాదిత అంశాలు 1. ఒప్పంద కాలపరిమితి 66 ఏళ్లు 2. ఏడాదికి ఎకరానికి లీజు కింద రూ.100 చొప్పున కాంట్రాక్టర్ ప్రభుత్వానికి చెల్లించాలి. 3. మొత్తం 625 పడకలలో 70 శాతం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న వారికి కేటాయించాలి. వీరికి సెలెక్ట్ పేషంట్స్ అని పేరు పెట్టారు. 4. మిగిలిన 30 శాతం బెడ్ లను కమర్షియల్‌గా వినియోగించుకొని కార్పొరేట్ ఫీజులు వసూలు చేసుకోవచ్చు. 5. ఒప్పందం అయిన ఒక ఏడాది కాలంలో 100 ఎంబిబిఎస్ సీట్లతో కాలేజీని ప్రారంభించాలి. 6. మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఐదేళ్ల వరకు లేదా ఆసుపత్రి నిర్మాణం అయిన తరువాత జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం 80 శాతం పడకలు పేషెంట్లతో నిండేదాకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ సంస్థ ఆధీనంలో ఉంటుంది. 7. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ సంస్థకు ఇస్తూ ప్రభుత్వం ఒప్పందం చేస్తుంది. 8. సెలెక్ట్ పేషెంట్స్ కేటగిరీలో ఆసుపత్రిలో చేరి (ఇన్ పేషెంట్‌గా) వైద్యం లేదా శస్త్ర చికిత్సలు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ లేదా సిజిహెచ్ లేదా ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (పిఎంజెఎవై) రేట్లు ప్రకారం కాంట్రాక్టర్లకు ఫీజులు చెల్లిస్తుంది. 9. ప్రతి మూడేళ్లకు ఒకసారి డయాగ్నిస్టిక్ చార్జీల రేట్లు, ఏడేళ్లకోసారి మిగిలిన అన్ని రకాల వైద్య, శస్త్ర చికిత్సల చార్జీలు పెంచుతుంది. 10. ఆరోగ్యశ్రీ కార్డ్ ఉన్న వారికి మాత్రమే ఉచితంగా వైద్యం చేయబడుతుంది. ఈ కేటగిరీలో పేషెంట్లకు శస్త్ర చికిత్సలు చేయాలంటే ముందుగా ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలి. 11. రక్త పరీక్షలు, పాథాలజీ, రేడియోలజీ వంటి పరీక్షలకు చార్జీలు చెల్లించాలి. 12. ఔట్ పేషెంట్ (ఓ.పి) లకు మాత్రమే ఉచితంగా వైద్యం చేస్తారు. 13. జనరిక్ మందులు మాత్రమే ఉచితంగా ఇవ్వాలి. 14. మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్, పారా మెడికల్, ఇతర అనేక రకాల మెడికల్ ట్రైనింగ్ కాలేజీలు కాంట్రాక్టర్ నెలకొల్పుకోవచ్చు. 15. మెడికల్ సీట్ల ఫీజులు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఈ విధానంతో ప్రభుత్వం అందరికీ ఉచిత వైద్యం అందించాలనే బాధ్యత నుండి వైదొలుగుతున్నది. ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్న సేవలకు భిన్నంగా ఇవి ఉంటాయి. ప్రభుత్వ వైద్య సేవలు పొందటానికి మొదటిసారిగా ప్రభుత్వం ప్రజలను రెండు రకాలుగా విభజిస్తున్నది. ఆరోగ్యశ్రీ కార్డ్ ఉంటేనే ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలు, బెడ్ లేదా ఇన్ పేషెంట్ వైద్యం కోసం చేర్చుకుంటారు. ఒకవేళ పేదవాళ్ళయి ఆరోగ్యశ్రీ కార్డు లేక పోతే వారికి ఉచితంగా వైద్యం చేయరు. ప్రభుత్వం సకాలంలో వైద్య బిల్లులు కాంట్రాక్టర్‌కి చెల్లించకపోతే కాంట్రాక్టర్ ఉచిత వైద్యాన్ని నిలిపి వేయొచ్చు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య బిల్లులు చెల్లించటం లేదని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటళ్లు తరచూ ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు నిలిపివేస్తున్న విషయం తెలిసిందే. ప్రమాదానికి గురై చావు బతుకుల్లో ఉన్న వ్యక్తికి ఎమర్జెన్సీగా వైద్యం చేయరు. ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిన తరువాతే వైద్యం చేస్తారు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

## బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్‌ఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. ”సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము” అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

## పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాది లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే ర్టేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్టులు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని బీఆర్ఎస్ ఆరోపణ...

హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీజేపీ నేతలకు చెంపపెట్టు లాంటిదని రవీంద్ర కుమార్ వ్యాఖ్య...

పీసీ ఘోష్ కమిషన్ రాజకీయ దురుద్దేశంతోనే ఏర్పాటు చేశారని విమర్శ....




**నల్లగొండ టౌన్,అన్వేషణేత్రం, ఏప్రిల్ 23:**

నల్లగొండ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూకాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గా ప్రసిద్ధి చెందింది,లక్షల ఎకరాలకు సాగునీరు గ్రామాలు, పట్టణాలకు తాగునీరు అందించే కాళేశ్వరం కూలిపోయిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని కాంగ్రెస్ నేతల అబద్దపు మాటలు దుష్ప్రచారం చేస్తుండ్రు మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేస్తామని ఎల్అండ్టీ ముందుకు వస్తే బెదిరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది.వచ్చిన ధాన్యం చూసి కేంద్రమే ఆశ్చర్యపోయింది.ఆఖరికి వరి కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని పేర్కొన్నారు.మెడిగడ్డ మరమ్మతులను కావాలనే అడ్డుకున్నారు ...కుంగిన పిల్లర్లను రెండున్నర సంవత్సరాల పాటు రిపేరు చేయకుండా రైతన్నలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చేశారని ఆరోపించారు.పరిపాలన చేతకాక కేసీఆర్పై,వారి కుటుంబం పై విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.సీఎం, మంత్రివర్గం ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలు..పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో డిండి లిఫ్ట్కు నష్టం జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం ఇది కాంగ్రెస్ హామీలు మరిచి డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మండిపాటు...రైతులకు పంట కొనుగోళ్లు లేవు, యూరియా లేదు, కరెంట్ లేదు రైతులు ఈరోజు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది ధాన్యం కొనుగోలు కేంద్రాలను రేపటి నుంచి సందర్శిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలిస్తారు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం లేదా అవకతవకలు జరగకుండా టిఆర్ఎస్ నాయకులు రైతులకు అండగా ఉంది సహకరిస్తారని ప్రభుత్వ అధికారుల అలసత్వం వల్ల వడ్లు కొనుగోలు మందగిస్తున్నది వాస్తవం రైతులకు తూకం రూపంలో తరుగు ఎక్కువ తీయడం జరుగుతుంది నివారించటానికి బి ఆర్ ఎస్ కార్యకర్తలు కల్లాల్లో పర్యరిస్తారని చెప్పారు.ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు..ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్రలుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి,బండ నరేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలూ చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ కుమార్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కమిటీలు ఏర్పాటు– ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం

**అన్వేషనేత్రం, ప్రతినిధి ఏప్రిల్ 23:**

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబుగారు , నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేతగారు , బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్యగారు, మార్కెట్ చైర్మన్లు గుత్తా మంజుల–మాధవ్ రెడ్డి, నర్రా వినోద–మోహన్ రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత–శ్రీనివాస్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత–రమేష్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పార్టీకి కట్టుబడి ప్రజలకు సేవ చేసే వారికి అవకాశాలు ఇస్తామని స్పష్టం




చేశారు.బీఆర్ఎస్ పార్టీ మన ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి అభివృద్ధి మాత్రం చేయలేదని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు.రానున్న ఏ ఎన్నికైనా నకిరేకల్ నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2029లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానిగా చేయడమే మన లక్ష్యమని అన్నారు. మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ అసంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశం కి అధిక మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతు, నిత్యం ప్రజల్లో ఉండే గొప్ప నాయకుడు వీరేశం ని కొనియాడారు. పార్టీ ఆదేశాల మేరకు మండల, గ్రామ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.



# బీసీల పట్ల కేంద్రానిది సవతి తల్లి ప్రేమ .. బీసీ నేత ధనుంజయ నాయుడు



**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :23 (అన్వేషనేత్రం ):**

జనగణనలో బీసీ ప్రస్తావన చేయకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులైన బూర వెంకటేశ్వర్లు ఎండి గౌస్ పాషా పెంద్ర కృష్ణ ఐతరాజు లింగయ్యలతో కలిసి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం బొమ్మగాని ధర్మబిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ నిజానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని తను మొదటిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు అతని కులం ఓసి సామాజిక వర్గానికి చెందినదని తను అధికారంలోకి వచ్చిన తరువాత తన అధికారాన్ని ఉపయోగించుకొని తన కులాన్ని బీసీ సామాజిక వర్గానికి మార్పిడి చేసుకున్నారని అందువల్ల నరేంద్ర మోడీకి బీసీల పట్ల ప్రేమ లేదని బిజెపి కూడా అగ్రవర్ణాల పార్టీగా ముద్ర పడిపోయిందని అందువల్లనే జనగణ లో కులగణన చేయకుండా అడ్డుకుంటున్నారని అందుకని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని మరియు ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అనేది జగద్వితమని ఆయన అగ్రకుల మను భావజాలంతో ఏం చెప్పినా నరేంద్ర మోడీ అదే చేస్తారని భారతదేశాన్ని ముక్కలు చేయడమే ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానమని గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే మిషన్లుగా మాత్రమే చూస్తున్నారని కానీ బీసీల్లో చైతన్య వచ్చి మేము ఓట్లు వేయడానికి తప్ప అధికారం చేపట్టడానికి పనికిరామా అని ప్రశ్నించే స్థాయికి వచ్చారని అందువల్లనే తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో కేంద్రంలో రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు బీసీలను మోసం చేసి 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కేవలం 21 శాతానికే పరిమితం చేసినా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 56% సీట్లను మున్సిపాలిటీలో 61% బీసీలు గెలుపొందారని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చి జనాభా దామాషా ప్రకారం చట్టసభలోను విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లోనూ బడ్జెట్లోనూ రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గౌరవనీయులైన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహిళమనులు కు కాంగ్రెస్ ను ప్రతి నిమిషం ప్రజల కోసం తన జివితాన్ని నిత్యం పరితపించే ప్రభుత్వ విప్ వేముల విరేషమన్నా పనిచేసే





ఓటర్ మహాశయులకు హృదయపూర్వక నమస్కారాలతో.....,
మన అధినాయకుడు అయిన ప్రభుత్వ విప్, గౌరవ స్థానిక శాసనసభ్యులు, పెద్దలు, గౌరవనీయులు" శ్రీ వేముల వీరేశం" అన్న గారి ఆదేశాల మేరకు, నకిరేకల్ నియోజకవర్గ, కాంగ్రెస్ పార్టీ ముఖ్యలు మరియు నాయకుల,కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశానికి నా వంతు బాధ్యతగా హాజరు కావడం జరిగింది.
ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, డిసిసి అధ్యక్షులు "పున్న కైలాస్ నేత" అన్నగారు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మరియు ఎన్నికల ఇంచార్జ్ పెద్దలు గౌరవనీయులు, మువ్వ విజయ్ బాబు అన్నగారు పాల్గొని పార్టీని బలోపేతం చేయడం మరియు ప్రభుత్వ పథకాలు మరియు గ్యారంటీలు పల్లె పల్లెకు చేరే విధంగా ప్రయత్నం చేయడం గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశానికి తమ వంతు బాధ్యతగా హాజరై విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.
మీ సోదరి....,
శ్రీమతి గాదే గీత, అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు.






ఘట్కేసర్ సికల్ డిప్యూటీ కమీషనర్ శ్రీ వాణీ రెడ్డి గార్ని ఈ రోజు తన నివాసములో కలవడము జరిగింది యమనంపేట్ ఇస్మాయిఖంగూడ శ్రీనివాస్ నగర్ మరియు శ్రీ పద్మావతి గోడదేవి రంగనాథ స్వామి ఆలయములోనీ అభివృద్ధికి జి ఎచ్ ఎమ్ సి తరపున డెవలప్మెంట్ కోసము సహకారం చేయగలరని కోరడము జరిగింది అలాగే శ్రీనివాస్ నగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్య గురించి మాట్లాడుము జరిగింది,డిప్యూటీ కమీషనర్ గారు సానుకూలంఘా స్పందించి సత్వరమే పరిష్కారం
చేయిస్తానని హామీఇచ్చారు
ఇట్లు
పోలేగౌని శ్రవణ్ కుమార్ గౌడ్
సీనియర్ కాంగ్రెస్ నాయకలు
అంతర్ జాతీయకబడ్డీ క్రీడకారుడు
జై కాంగ్రెస్ జై టీపీసీసీ








డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే లక్షలాది వాహనదారులు, ప్రయాణికులకు భారీగా ట్రాఫిక్ ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఎన్హెచ్–65 మార్గంలో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు తీవ్రమైన రద్దీ నెలకొని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ మార్గాన్ని యాక్సిడెంట్ ఫ్రీ కారిడార్గా మార్చాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.సుమారు ?941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్కు రాష్ట్ర ప్రభుత్వం ?200 కోట్ల వాటా ఇవ్వడానికి ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేసినట్లు మంత్రి వెల్లడించారు. నాగపూర్ తరువాత దేశంలో చేపట్టబడుతున్న రెండో అతిపెద్ద డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ఇదేనని పేర్కొన్నారు.ఈ కారిడార్ నిర్మాణం పూర్తయితే ఎల్బీనగర్, హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20 లక్షల మందికి ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని, హైదరాబాద్–విజయవాడ రహదారిపై ప్రయాణించే వాహనదారులు నగరాన్ని కేవలం 15 నిమిషాల్లో దాటే వీలుంటుందని తెలిపారు..ప్రాజెక్ట్లో కింద సర్వీస్ రోడ్డు,మధ్యలో జాతీయ రహదారి,పైభాగంలో మెట్రో రైలు ఏర్పాటు చేసే విధంగా నిర్మాణం ఉండనున్న నేపథ్యంలో సాంకేతిక అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు చెప్పారు..బలమైన ఫౌండేషన్తో,విస్తృతమైన మరియు పటిష్టమైన పిల్లర్లతో కారిడార్ నిర్మాణం చేపట్టాలని సూచించారు..డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పనులను ఒకే వర్క్ ఏజెన్సీకి అప్పగిస్తే సమన్వయం మెరుగుపడి,పనులు వేగంగా మరియు సమాంతరంగా పూర్తి చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడినట్లు మంత్రి తెలిపారు..వీశీ=ున ద్వారా త్వరితగతిన అనుమతులు పొందుతూ టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు..ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే వార్షిక ప్రణాళికలో పొందుపరచినట్లు సంబంధిత అధికారులు తెలిపారు..నవీ=ా కూడా ప్రాజెక్ట్కు అనుమతి ఇవ్వడానికి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు..అధికారులు తమ స్థాయిలో ప్రక్రియలను వేగవంతం చేస్తే,వచ్చే వారం కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ప్రాజెక్ట్కు తక్షణ ఆమోదం తీసుకురావడానికి కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు..

# ఘోష్ కమిషన్ను పక్కన పెట్టిన హైకోర్టు

## న్యాయం గెలిచినట్లేనన్న పద్మాదేవేందర్

**మెదక్,**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్టేనని ఆమె పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని ఆమె విమర్శించారు. న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.




దేవరకొండ పట్టణంలోని స్వర్ణ కారుల సంఘం సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు....పట్టణంలోని 20వ వార్డులో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించి దేవరకొండ అభివృద్ధిపై ప్రసంగించిన ఎమ్మెల్యే....మున్సిపల్ ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్ల నిర్మాణం..ఘణంగా సన్మానం చేసి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపిన సంఘం సభ్యులు....

# వైద్యులు రోగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి .. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## తనిఖీ సమయంలో అందుబాటులో లేని డాక్టర్లు

## డాక్టర్ల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం

**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :23 (అన్వేషనేత్రం):**

ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యులు రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం హుజుర్ నగర్ (ప్రాంతీయ వైద్యశాల) ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది సమయం కాకముందే విధుల నుంచి వెళ్లిపోవడంపై కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. అనంతరం డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బాంక్ కేంద్రలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు విధి నిర్వహణలో సమయానికి రోగులకు





అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓపి విభాగంలో సమయపాలన పాటించని డాక్టర్లను, కాంట్రాక్టు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరెండేంట్ ని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని. సాధారణ ప్రసవాలు అధికంగా జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణపై శానిటేషన్ సిబ్బందిని, నర్సింగ్ ఆఫీసర్లను అభినందించారు. కాయకల్పలో అవార్డ్ పొందాలని ఆకాక్షించారు.మెరుగ్గా పారిశుధ్య పనులను నిర్వహించి ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం, ఓపి విభాగం, బ్లడ్ స్టోరేజి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న ఓపి బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిటీ స్కాన్ మిషన్ పని తీరును పర్యవేక్షించారు. టి హబ్ నిర్వహణలో ఉన్న లోపాలను అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, సూపరెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ వనజ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ 23 (అన్వేషనేత్రం):**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, వజ్జె వీరయ్య, షేక్ సైదా, కోల నాగేశ్వరరావు, ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల





అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.




# అరోమా కేఫ్ రెస్టారెంట్ గొప్పగా ప్రారంభోత్సవం

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి




**నల్గొండ టౌన్,అన్వేషణ నేత్రం, ఏప్రిల్ 23:**

నల్గొండ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కేఫ్ రెస్టారెంట్ శివాజీ నగర్ ఎస్బిఐ బ్యాంక్ ముందు నేడు ప్రారంభించిన నలగొండ పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఎంతో రుచికరమైన అరోమా కేఫ్ లో చికెన్ బిర్యానీ మటన్ బిర్యానీ ఫిష్ బిర్యానీ చైనీస్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ రోటి అందుబాటులో ఉన్నాయని పట్టణ ప్రజలకు రుచికరమైన భోజనాలు సిద్ధం చేశారని వారు తెలిపారు హోటల్ నిర్వాకులు లూర్వి యాదవ్, అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హోటల్లో మంచి రుచికరమైన భోజనాలు ఆనంద వాతావరణంలో హోటల్ పరిశుభ్రత సర్వీస్ బాయ్స్ వినియోగదారులకు కావలసిన ప్రతి ఒక్క ఆహార పదార్థాలపై తక్కువ ధరలు మా హోటల్లో ఉన్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నల్గొండ పట్టణ నగర డిప్యూటీ మేయర్ మహ్మద్ హమీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్బ కొని రమేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి కార్పొరేటర్లు యమ కవిత దయాకర్, అల్లి సుభాష్ కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలి..

## సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎండి సలీం



**నల్లగొండ టౌన్, అన్వేషణ నేత్రం, ఏప్రిల్ 23:**

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ బస్టాండ్ లో నిరవధికంగా కొనసాగే సమ్మెలో రెండో రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు కార్మికుల వెన్నంటి ఉండి పోరాడుతుందని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ పరిరక్షణకై కార్మికులు సమ్మె చేసేటప్పుడు కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచి ఇచ్చిన హామీని మరిచిందని అన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించేదానికన్నా ఆర్టీసీని ప్రైవేటు పరం చేయడంలో ప్రభుత్వం అధిక చొరవ చూపుతుందని ప్రజా పాలనలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం బాధాకరమని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీలతో మరొక మారు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి సాచివేత ధోరణి సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రివర్యులు సమ్మె విరమిస్తేనే చర్చలు జరుపుతామనడం విడ్డూరమని ఇది నియంతృత్వ ధోరణి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే గత ప్రభుత్వం మాదిరిగా కార్మిక ఉద్యమాలను అణిచివేసే వైఖరి ప్రదర్శిస్తుందని సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం కోసం కార్మికులు ఎదురుచూస్తున్న కార్మికులకు పోరాటం తప్ప మరో దారి లేదని పాలకులు గ్రహించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను రెచ్చగొట్టడం సరైనది కాదని అన్నారు. విద్యుత్తు ఎయిర్ బస్సుల డ్రైవర్లు సమ్మెకు మద్దతు తెలియజేయాలని ఆర్టీసీ పరిరక్షణకై జరిగే ఈ పోరాటంలో ప్రజలు మేధావులు ఇతరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ ,డిపో కార్యదర్శి షేక్ గులాం రసూల్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుట రవీందర్,ఉపాధ్యక్షులు లకపాక రాజు సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ ఆర్టీసీ జేఏసీ నాయకులు భువనగిరి నరేందర్ ఎన్ ఆర్ సి రాజు చంద్రయ్య యాసిన్ పాల్గొన్నారు.

# సెయింట్ ఆల్ఫెన్సెస్ స్కూల్లో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్

## ఇండియా వారి వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

**నల్లగొండ టౌన్,అన్వేషణ నేత్రం,ఏప్రిల్ 23:**



ఈనెల 22వ తేదీన నల్గొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫెన్సెస్ స్కూల్లో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రిన్సిపల్ రెవెరెన్ బ్రదర్ హృదయ్ కుమార్ రెడ్డి మరియు రెవెరెన్ బ్రదర్ సెబాస్టియన్ వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో పిఇటి టీచర్లు జి. జయంత్ కుమార్, బి. అంబ్రోస్, ఎం. లక్ష్మి, ఎం. రాజు, మరియు సెయింట్ ఆల్ఫెన్సెస్ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్ 7వ డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఈ వేసవి కరాటే శిక్షణ శిబిరం అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే షావలిని షోటోఖాన్ సీనియర్ ఇన్స్ట్రక్టర్ కట్ట అయోధ్య రాములు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి

## ఎ.ఎ.వీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం









**నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం**

నకిరేకల్ పట్టణంలోని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎ.ఎ.వీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజాగాయని, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని, విద్యార్థుల ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు, నృత్యాలు, పాటలు స్థానిక ప్రజలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.











**నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం :-**

నార్కెట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన బొబ్బిలి మల్లేష్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన హోల్‌సేల్ కూరగాయల షాపును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నార్కెట్‌పల్లి మండలంలోని అమ్మనబోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జె ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఇటువంటి ప్రయత్నాలు యువకులు విద్యావంతులు కాలిగా ఉండకుండా ఇలాంటి షాపులు కానీ డైవింగ్ నేర్చుకున్న వారు కార్లు ఆటోలు సబ్సిడీ లోన్స్ బ్యాంక్ ల ద్వారా తీసుకొని అభివృద్ధి చెందడం ఏదయినా అవసరం ఉన్న నన్ను కూడ కలిసి సలహాలు తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో డీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య నార్కెట్‌పల్లి సర్పంచ్ భరత్ , అమ్మనబోల్ సర్పంచ్ సైదులు గారు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**నకిరేకల్....**

నకిరేకల్ మండలం నెల్లిబండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని లారీల కొరత రాకుండా, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

## నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమా



**నకిరేకల్....**

నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలోని శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల



వీరేశం గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా నియమితులైన యానాల యాదగిరి రెడ్డి గారికి మరియు ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సమిష్టిగా కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు, నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత–శ్రీనివాస్ గారు, స్థానిక సర్పంచ్ రాఘవులు గారు, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి మేఘాలయలో అంగన్‌వాడీ సేవలు మరియు బాల్యదశ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధ్యయనం చేశాను.

వారి నమూనాను స్వయంగా చూసేందుకు కేంద్రాలను సందర్శించాను. మేఘాలయ 'ప్రారంభ బాల్య అభివృద్ధి మిషన్' 0–6 సంవత్సరాల పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు విద్యను అద్భుతంగా సమన్వయం చేస్తుంది."1000 రోజుల కార్యక్రమం" మరియు 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లల పోషణ మరియు చదువుపై ఇంట్లో తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేసే కమ్యూనిటీ వాలంటీర్లుగా శిక్షణ పొందిన యువత నన్ను బాగా ఆకట్టుకున్నారు.మెదడు అభివృద్ధిలో 75 శాతం మొదటి 3 సంవత్సరాలలోనే జరుగుతుంది కాబట్టి, వారి తల్లిదండ్రుల అవగాహన నమూనా బలమైన ఫలితాలను అందిస్తోంది.తెలంగాణలో ఈ ఉత్తమ పద్ధతులను అమలు చేయడానికి కృషి చేస్తాం.






## రేపు దేవరకొండకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు రాక.




రేపు అనగా తేదీ 24.04.2026 రోజు దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లెపల్లి మండలంలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సమీపం రైతు వేదిక వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్‌డబి శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా

## ఆర్టీసీ సమ్మెకు బిఆర్ఎస్ సంఘీభావం

### ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని ప్రభుత్వం


**హైదారబాద్,**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావం తెలిపుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత కేసీఆర్ ప్రభుత్వంలోనే కేబినెట్ ఆమోదం తెలిపి, జీవో, గెజిట్ ఇచ్చామన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందే అమలు చేయమని ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారన్నారు.రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడం వల్లే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రూ.3000 కోట్లు ప్రభుత్వం బకాయిలు పడింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులకు డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేకపోతుందని విమర్శించారు. కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చాలన్నారు. తక్షణమే మహాలక్ష్మి బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట





# జెర్సీ రంగు మారినప్పటికీ జోరు తగ్గని కోహ్లీ

సాధారణంగా తమ సంప్రదాయ ఎరుపు రంగు జెర్సీలో అద్భుతాలు చేసే విరాట్ కోహ్లీ, ఆకుపచ్చ జెర్సీలో కూడా మంచి రికార్డులనే నమోదు చేశాడు. ఇప్పటివరకు గ్రీన్ జెర్సీలో 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కింగ్ కోహ్లీ 142 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 522 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు, ఒక అద్భుతమైన శతకం కూడా ఉన్నాయి. ఈ జెర్సీలో బరిలోకి దిగినప్పుడు అతడు ఏకంగా 32 ఫోర్లు, 24 సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. జట్టు జెర్సీ రంగు మారినప్పటికీ తన బ్యాటింగ్ జోరు తగ్గలేదని కోహ్లీ నిరూపించాడు.గ్రీన్ జెర్సీలో విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ 2016లో నమోదైంది. ఆ సీజన్‌లో రికార్డు స్థాయిలో 973 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. గుజరాత్ లయన్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తోటి ఆటగాడు ఏబీ డివిలియర్స్ తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 55 బంతుల్లోనే 198 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లీ ఆడిన ఆ చారిత్రాత్మక ఇన్నింగ్స్ వల్ల ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 144 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. గ్రీన్ జెర్సీలో ఆర్సీబీకి లభించిన అతిపెద్ద విజయం ఇదే కావడం విశేషం.2013 నుంచి 2019 వరకు ఆకుపచ్చ జెర్సీలో అదరగొట్టిన కోహ్లీ, ఆ తర్వాత కొన్నేళ్ల పాటు కాస్త ఇబ్బంది పడ్డాడు. ముఖ్యంగా 2021 నుంచి 2024 మధ్య కాలంలో కోల్‌కతా, హైదరాబాద్, రాజస్థాన్ జట్లపై వరుసగా 5, 0, 0, 18 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ నాలుగు మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో తీవ్రంగా తడబడ్డాడు.అయితే, 2025 సీజన్‌లో జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై మ్యాచ్ విన్నింగ్ అర్ధ శతకం సాధించి మళ్లీ తన లయ అందుకున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రెండు అద్భుతమైన షాట్లతో మంచి టచ్‌లో కనిపించినప్పటికీ.. 19 పరుగుల వద్ద లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో విరాట్ కోహ్లీ ప్రయాణం ఆసక్తికరంగా సాగుతోంది. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కొనసాగుతున్న కోహ్లీ.. ఈసారి తన స్ట్రైక్ రేట్‌ను మెరుగుపరుచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో 158 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధ శతకాలు కూడా ఉన్నాయి. అయితే, జట్టు కోసం వేగంగా పరుగులు సాధించే క్రమంలో విరాట్ తరచూ 20 లేదా 30 పరుగుల వ్యవధిలోనే తన వికెట్ కోల్పోతుండటం గమనార్హం.



# తప్పుగా అర్థం చేసుకున్న నెటిజన్లు

## జర్మనీ మోడల్ లిజ్లాజ్ వివరణ

జర్మనీ మోడల్ లిజ్లాజ్ ఒక్క రోజులో సోషల్? మీడియాలో పాపులరైంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె పోస్టుకు లైక్ రావడంతో లిజ్లాజ్ పేరు ఒక్కసారిగా వైరల్? అయింది. ఆమె పోస్ట్?కు లైక్? కొట్టడంతో నెటిజన్లు కోహ్లీని ట్రోల్ చేస్తున్నారు. దీనిపై లిజ్లాజ్ స్పందిస్తూ కోహ్లీపై విమర్శలు రావడం తనకు బాధగా అనిపించిందని తెలిపింది.విరాట్? కోహ్లీ తన పోస్ట్?ని లైక్? చేసినందుకు చాలా సంతోషపడ్డానని లిజ్లాజ్? తెలిపింది. "విరాట్ కోహ్లీ నా ఫొటోని లైక్ చేసినప్పుడు ముందుగా నేనెంతో సంతోషించాను. ఆ తర్వాత ఆ పోస్ట్‌ని ఆయన అన్‌లైక్ చేశారు. అనుకోకుండా నేను పాపులర్ అయినందుకు ఆనందమే కానీ, తర్వాత బాధగా అనిపించింది. ఈ ఒక్క లైక్ సోషల్ మీడియాలో ఇంత పెద్ద స్టోరీ అవుతుందని అనుకోలేదు. నా ఫొటోని కోహ్లీ లైక్? చేసినందకు ఇంతగా ట్రోల్ చేస్తారనుకోలేదు. ఆ లైక్ వెనక కోహ్లీకి ఏ దురుద్దేశం లేకపోయినా నెటిజన్లు తప్పుగా అర్థం చేసుకున్నారు. ఏదేమైనా నా ఫొటోని స్టార్ క్రికెటర్ లైక్ చేసినందుకు గర్వంగా అనిపించింది" అని లిజ్లాజ్ పేర్కొంది. ఈ జర్మనీ మోడల్ లిజ్లాజ్? ఐపీఎల్ మ్యాచ్‌లను తెగ ఇష్టపడుతుంది. అందులోనూ ఆర్సీబీకి వీరాభిమాని అని గతంలో చెప్పింది. తాజాగా లిజ్లాజ్ ఆర్సీబీ జెర్సీ ధరించి పాటపాడుతున్న ఓ వీడియోని ఇన్‌స్టాలో పోస్టు చేసింది. దీంతో నెటిజన్లు 'ఆర్సీబీ తదుపరి ఆడనున్న మ్యాచ్‌కి మీరు వస్తున్నారా?' అంటూ ఆ వీడియోకు నెటిజన్ కామెంట్ పెట్టారు. 'కచ్చితంగా ఒక రోజ వస్తాను' అని లిజ్లాజ్ ఆ కామెంట్?కు రిప్లై ఇచ్చింది.లిజ్లాజ్ జనవరి 30న తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. గోల్డెన్ అవర్ షాట్స్ అంటూ సూర్యాస్తమయం వేళ దిగిన ఆ ఫొటోలకు విరాట్ కోహ్లీ లైక్ కొట్టినట్లు నెటిజన్లు గుర్తించారు. ఈ వార్త బయటకు రాగానే అసలు ఈ లిజ్లాజ్ ఎవరు? అని గూగుల్ చేయడం మొదలుపెట్టారు. లిజ్లాజ్ జర్మనీకి చెందిన ఒక వ్లాగర్ ,సింగర్ అని తెలుసుకున్నారు. ఈమె ఎంఎస్సీ సైకాలజీ పూర్తి చేసింది. ఇన్?స్టాగ్రామ్?లో ఆమెకు సుమారు 4.27 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. విరాట్ కోహ్లీ లాంటి సెలబ్రిటీలు పొరపాటున స్క్రీన్ స్క్రోల్ చేస్తున్నప్పుడు లైక్ బటన్ ప్రెస్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీ కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల వారిని ఆయన ఫాలో అవుతుంటారని, అందులో భాగంగానే లైక్ కొట్టి ఉండొచ్చని అంటున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న వేళ కోహ్లీకి సంబంధించిన ఈ చిన్న విషయం కూడా పెద్ద సెన్సేషన్?గా మారింది.భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్ని ఇష్టపడే విదేశీయులు చాలామందే ఉన్నారు. తానూ ఈ జాబితాలో ఉన్నానంటోంది లిజ్లాజ్. ఆమెకు మన దేశమంటే ఎంతిష్టమంటే ఇప్పటికే ఇక్కడి కట్టూ-బొట్టును నేర్చుకుంది. సంస్కృతీ సంప్రదాయాల్ని ఒంటబట్టించుకుంది. ఆమె భారత పర్యటనకు వచ్చిన ప్రతిసారీ వారాలు, కొన్నిసార్లు నెలల తరబడి ఇక్కడే ఉండేందుకు ఆసక్తి చూపుతుంది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, గోవా ఇలా ఇప్పటికే చాలా ప్రదేశాలను చుట్టేసింది. ఇక్కడి దేవాలయాలను దర్శించుకుంటుంది. పెళ్లిళ్లకూ హాజరవుతుంటుంది. చీర కట్టుకొని, బొట్టు పెట్టుకొని సంప్రదాయబద్ధంగా తయారవడమంటే తనకు ఇష్టమని చెప్పింది. తన ఇన్‌స్టా పేజీలో పోస్ట్ చేసే ట్రావెల్ కంటెంట్‌లో ఇండియా టూర్‌కు సంబంధించినవే ఎక్కువగా ఉంటాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA

# నన్ను నమ్మి..నడిపించిన నా దేవత

## భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు

యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్లు, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేడుకలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.



# సల్మాన్ వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.





# బాలయ్యతో కొరటాల శివ మూవీ

ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉంది. బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒక సినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..? ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా..? ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది..? అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434